# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నంబులపూలకుంట,
డిసెంబర్ 10 ప్రభాతవార్త
పూసల బజార్‌లో నివసిస్తున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తండ్రి, కొడుకులు ఇద్దరు ప్రమాధవశాత్తు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు మరణించిన కుటుంబ సభ్యులకు కర్చుల నిమిత్తం ఎన్‌పి కుంట తెలుగుదేశం పార్టీ నాయకులు 10000/ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలగిరి బాష, దండే రవి, వంకమద్ది రవి, షేక్ ఫయాజ్, గంగాధర్ పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

# రాస్తా సమస్య పరిష్కారం

నంబులపూలకుంట,
డిసెంబర్ 10 ప్రభాతవార్త
జిల్లా కలెక్టరు, ఎమ్మెల్యే నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో నమోదు అయిన ఫిర్యాదు ఏమనగా నంబులపులకుంట మండలం ఎగువతుపల్లి గ్రామస్తులు తమ గ్రామానికి పూర్వం నుండి రాస్తా లేదని తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అని ఫిర్యాదు చేయగాపై విషయంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రైవేట్ భూములలో రాస్తా కొరకు కొలతలు (3 మేరకు ప్రైవేట్ భూమిలో) వేసి భూముల యజమానులతో పలు మార్లు విచారణ జరిపి గ్రామానికి రాస్తా కోసం సహకరించాలి అని కోరి రైతుల సమ్మతితో గ్రామ పంచాయతీ నిధులతో బుధవారం రాస్తా కోసం మండల అధికారులు, పి.కొత్త పల్లె గ్రామ సర్పంచ్, మండల కన్వీనర్ ఇతర మండల నాయకులు, ఎగువతుపల్లి గ్రామస్తులు కలిసి భూమి పూజ చేసి రోడ్డు పనులు ప్రారంభించడం అయినది. పూర్వం నుండి రాస్తా సమస్య పరిష్కారం చూపినందుకు ఎగువతుపల్లి గ్రామస్తులు ఎమ్మెల్యే కలెక్టర్‌కి, మండల అధికారులకు కృతజ్ఞతలు తెలియచేశారు.


రాస్తాకు కొలతలు కొలుతున్న దృశ్యం

# ఐ.జి.డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నంబులపూలకుంట, డిసెంబర్ 10 ప్రభాతవార్త
ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ (ఐజిడి) వారి ఆధ్వర్యంలో సాల్ట్ (అయోడిన్ ప్రాజెక్ట్) భాగంగా రెడ్డివారి పల్లి అంగన్వాడీ స్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయోడిన్ లోపాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు వివరణ ఇచ్చారు. అలాగే అయోడిన్ ఉన్న ఉప్పు ఎందుకు అవసరమో, దానివల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమ ంలో ఐజిడి ఓఆర్‌డబ్ల్యూ రవీంద్ర, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆక్రమణల ఫిర్యాదుపై స్పందించిన అధికారులు

నంబులపూలకుంట, డిసెంబర్ 10 ప్రభాతవార్త
నంబులపులకుంట మండలం నంబులపులకుంట గ్రామంలో సర్వే నెం 580 విస్తీర్ణం 61 ఎకరాల్లో గల దేవలచెరువు ఆక్రమణకు గురి అవుతుందని వచ్చిన ఫిర్యాదులపై ఇరిగేషన్ ఎఇ, తహశీల్దారు, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వే వారు చెరువు ఆక్రమాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎవరైనా చెరువు ఆక్రమణకు పాల్పడినట్లు సర్వేలో వెల్లడైనచో సదరు ఆక్రమణదారులుపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొన్నబడును అని తెలియచేశారు.

## బాల్య వివాహాలు మరియు టీకాలపై అవగాహన

గాండ్లపెంట డిసెంబర్ 10 ప్రభాతవార్త
గాండ్లపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని రెక్కమాను ఉప కేంద్రంలో బాల్య వివాహాలపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు చిన్న వయసులో వివాహాలు చేస్తే పిల్లలు చాలా ఇబ్బంది పడతారని రకరకాల సమస్యలు వస్తాయని ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు టీకాలు పై అవగాహన కల్పించారు గర్భవతులు చిన్న పిల్లలకు సరైన టైంలో టీకాలు వేయించి అంటూ వ్యాధులకు గురి కాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## పొలం పిలుస్తుంది కార్యక్రమం

గాండ్లపెంట డిసెంబర్ 10 ప్రభాతవార్త
మండల పరిధిలోని కటారుపల్లి పంచాయతీలో వ్యవసాయ అధికారి పొలం పిలుస్తున్న కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా విత్తన శుద్ధి పై మరియు తెగుళ్లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

## దానాలల్లో అన్నిటికంటే అన్నదానం గొప్పది :: కదిరి ఆర్డిఓ వెంకటశర్మ

తలుపుల,డిసెంబర్10, ప్రభాతవార్త:
దానాలల్లో అన్నిటికంటే అన్నదానం గొప్పదని కదిరి ఆర్డిఓ వెంకటశర్మ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బుధవారం ప్రతి నెల 9వ తేదీన నిర్వహించే గర్భవతులు పరీక్షకు వచ్చేవారికి ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి ఆర్డిఓ వెంకటశర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భవతులకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఒక బృహత్తర కార్యక్రమం అన్నారు. గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవాలన్నారు. మీరు మంచి ఆహారం తీసుకుంటేనే మీకు పుట్టబోయే బిడ్డలు కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం ట్రస్టు సభ్యుడు మన్సూర్‌కు ఆర్డిఓ అభినందనలు తెలియజేశాడు. ట్రస్టు సభ్యుడు మన్సూర్ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వచ్చే గర్భవతులకు పరీక్షలు అనంతరం తిరిగి వారి గ్రామాలకు వెళ్లాలంటే సాయంత్రం అవుతుంది దానిని దృష్టిలో ఉంచుకొని భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. గర్భవతులకు, దివ్యాంగులకు, కార్యకర్తలకు దాదాపు 210 మందికి భోజన సదుపాయం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యులు ఆఫ్తాఫ్,ఆశిత, ట్రస్టు సభ్యులు ఆశా కార్యకర్తలు, గర్భవతులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త
ప్రభుత్వ కళాశాల(స్వ) అనంతపురము, ప్రధానాచార్యులు డాక్టర్ పద్మశ్రీ అధ్యక్షతన, మహిళ సాధికారత విభాగ సమన్వయకర్త డాక్టర్ బృందం ఆధ్వర్యంలో మహిళా సాధికారత విభాగం వారిచే ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ పద్మశ్రీ మహిళల హక్కులను లింగ, వర్ణ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలని, నేటి యువతకు హక్కులపై ప్రత్యేక అవగాహన కల్పించాలని, స్వేచ్ఛ, వేతనం కోసం నేటికీ మహిళలు పోరాటం కొనసాగిస్తు న్నారని తెలిపారు. డాక్టర్ బృంద మహిళల హక్కులు సాధికారతకు, పేదరిక నిర్మూలనకు, ఆరోగ్యకర సమాజ శ్రేయస్సుకు హితకరమైనవని తెలిపి మహిళా అధ్యాపకులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.

# కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శరత్‌కుమార్‌రెడ్డికి సన్మానం

అమడగూరు,
డిసెంబర్ 10 ప్రభాతవార్త
భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా చింత శరత్‌కు మార్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక శ్రీచౌడేశ్వరి కళ్యాణ మండపంలో బిజెపి నాయకులు ఆయనను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమడగూరు బీజేపీ నాయుకులు ఇందుకూరి సురేంద్రారెడ్డి, సుబ్బిరెడ్డి, పరమేష్‌రెడ్డి, వేమనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


శరత్‌కుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే కందికుంట

తనకల్లు,
డిసెంబర్ 10 ప్రభాతవార్త
రోడ్డు ప్రమాదంలో గాయపడిన దేశాయి హరినాథ్‌రెడ్డి, తనకల్లు మార్కెట్ యార్డ్ చైర్మెన్ భర్త జయకుమార్‌నాయక్‌లను బుధవారం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి నివాసాలకు వెళ్ళి దేశాయి హరినాథ్‌రెడ్డి, జయకుమార్‌నాయక్‌లను పరామర్శించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పోమేనాయక్ తాండకు చెందిన టిడిపి కార్యకర్త బి.రమణనాయక్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్యే వారి నివాసానికి వెళ్లి రమణనాయక్ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులును పరామర్శించి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ భరోసా ఇచ్చారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తనకల్లు మండలం పాపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఇద్దురు వ్యక్తులు మరణించడంతో వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు వున్నారు.


జయకుమార్‌నాయక్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

# పాఠశాలకు క్రీడా సామాగ్రి వితరణ


పాఠశాలకు క్రీడా సామాగ్రిని అందజేస్తున్న దృశ్యం

నల్లమాడ డిసెంబర్ 10 ప్రభాతవార్త,
నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రెడ్డిపల్లికి చెందిన గందోడి భాస్కర్ క్రీడా సామాగ్రిని అందజేశారు. బుధవారం తన జన్మదినం సందర్భంగా క్రికెట్ కిట్లు, బాల్ బ్యాడ్మింటన్ కిట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ రెడ్డికి అందజేశారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంకించారు. అనంతరం పాఠశాలకు క్రీడా సామాగ్రిని అందజేసిన భాస్కర్ కు పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితకుటుంబానికి 5 లక్షల బీమా చెక్కు పంపిణీ


ఫోటో రైటర్ వన్. చెక్కును పంపిణీ చేస్తున్న పరిటాల శ్రీరామ్

ముదిగుబ్బ. డిసెంబర్ 10. ప్రభాతవార్త. మండల పరిధిలోని మలక వేముల క్రాస్ లో గత కొద్ది రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో మరణించిన బండి గంగులప్ప కుటుంబానికి ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఐదు లక్షల బీమా చెక్కును అందజేశారు. బండి గంగులప్ప టీడీపీ సభ్యత్వం చేసుకోవడంతో ఐదు లక్షల బీమా వర్తించిందని శ్రీరామ్ పేర్కొన్నారు. రూ 5 లక్షల రూపాయల చెక్కును గంగుల రాములమ్మకు బుధవారంధర్మవరం టిడిపి పార్టీ ఆఫీసులో ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి టిడిపి పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. సభ్యత్వం ఉన్న కుటుంబంలో ఏదైనా ప్రమాదవశాత్తు ఆ కుటుంబానికి ఏమైనా జరిగితే పార్టీ అండగా ఉండి ఆ కుటుంబానికి అన్ని సహాయ సహకారాలు పార్టీ అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాటు టిడిపి సీనియర్ నాయకుడు నరసింహ యాదవ్ పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ పాల్గొన్నారు.

# పూలకుంట పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ..

### దాత గంగాధర్ ను సన్మానించిన ఉపాధ్యాయులు


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న హిందూపురం పార్ల మెంట్ అధికారి ప్రతినిధి యు గంగాధర్,


స్కూల్ ఉపాధ్యాయులు దాతకు సన్మానిస్తున్న దృశ్యం.

నల్లచెరువు, డిసెంబర్ 10, ప్రభాతవార్త , శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం నల్లచెరువు మండలంలోని కే పులుకుంట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బుధవారం టిడిపి హిందూపూర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి గంగాధర్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత గ్రామంలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందని, పాఠశాల విద్యార్థులకు ఏ అవసరమైనా తాను ముందుంటానని తెలిపారు. పిల్లలు బాగా చదువుకొని ఊరికి మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. ఈ సందర్భంగా దాత గంగాధర్ కు ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త
మానవ హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత అని హ్యూమన్ రైట్స్ ఫౌండర్ చైర్మన్ రామాంజనమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో బుధవారం మానవహక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం రామాంజనమ్మ మాట్లాడుతూ మనందరం పుట్టుకతోనే కలిగి ఉన్న మానవ హక్కుల గురించి తప్పక తెలుసుకోవాలన్నారు.
వాటిని పరిరక్షించుకోవాలని, వాటికి భంగం కలిగినప్పుడు ప్రతి ఒక్కరూ స్పందించవలసిన అవసరం వుందన్నారు. ప్రపంచ శాంతి ఒప్పందాలకు అనుగుణంగా ఏర్పడిన ఐక్యరాజ్యసమితి, 1948 డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంగా ప్రకటించిందన్నారు. మారుతున్న కాలంతో పాటుగా రాజ్యాంగబద్ధ హక్కుల ముఖ్య ఉద్దేశ్యమైన పౌర స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సహజసిద్ధ గౌరవం వంటివి సమాజంలో తగ్గిపోతుండడం విచారకరమన్నారు. అయితే జాతి, కుల, మత, వర్ణ, వర్గ, లింగ భేదాలకు అతీతంగా ప్రజలు హక్కులు కలిగిఉన్నారన్నారు. హక్కు లను పరిరక్షిం చాల్సి న బాధ్యత ప్రభుత్వాలద న్నా రు. సమాచార హక్కు చట్టం కడప జిల్లా సెక్రటరీ రాఘవరెడ్డి మాట్లాడుతూ వివక్షలేని జీవనం గడవడానికి హక్కులు ఉండాలన్నారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ వివక్షకు గురికాని క్రూరత్వం నుంచి వెట్టిచాకిరీ, బానిసత్వం వంటి వాటి నుంచి విముక్తి పొంది, పౌరులు స్వేచ్ఛగా వారి ఇష్టానుసారంగా జీవించే, ఏ ప్రాంతంలోనైనా పర్యటించే, జీవించే హక్కులు ప్రజలకున్నాయిన ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఏపి స్టేట్ చైర్ పర్సన్ జింక కళ్యాణి, ప్రసాదు, కేశవరెడ్డి, వంశీ, బిజెపి తాడిపత్రి పట్టణ ఉపాధ్యక్షు లు, తదితరులు పాల్గొన్నా రు.


కేక్ కట్ చేస్తున్న దృశ్యం

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి మనవరాలు జన్మదిన వేడుకలు

తాడిపత్రిటౌన్,
డిసెంబర్ 10 ప్రభాతవార్త
మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మనవరాలు, కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి, మౌనరెడ్డిల కుమార్తె దక్ష కేతిరెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం తాడిపత్రి వైసీపీ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్‌సిపి నాయకు లు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితో పాటు వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యదర్శి తాడిపత్రి, ధర్మవరం నియోజకవర్గాల పరిశీలకులు నార్పల సత్యనారా యణరెడ్డి, వైసీపీ నాయకులు, మహిళా విభాగం లీడర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కేతిరెడ్డి పెద్దారెడ్డికి కేక్ తినిపిస్తున్న దృశ్యం

## కూటమి పాలనలో వైద్య రంగం నిర్వీర్యం

### - మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి


కార్యక్రమంలో పాల్గొన్న కేతిరెడ్డి పెద్దారెడ్డి, వైసిపి నాయకులు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త
కూటమి పాలనలో వైద్య రంగం నిర్వీర్యమైందని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో కోటి సంతకాల సేకరణ కార్యక్ర మం చేపట్టిన విషయం విధితమే. తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రారంభించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బుధవారం విజయవంతంగా ముగిసింది. బుధవారం వైసిపి కార్యాలయం నుంచి సంతకాల ప్రతులను ప్రత్యేక వాహనంలో వైసీపీ జిల్లా కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా పెద్దారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో వైద్య రంగం నిర్వీర్యమైందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల మద్దతుతోనే ఇదంతా సాధ్యమైందని తాడిపత్రి నియోజకర్గంలో దాదాపు 40 వేల సంతకాలు సేకరించినట్లు అయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి నియోజకవర్గ పరిశీలకులు నార్పల సత్యనారాయణరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, మహిళా విభాగం లీడర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవ హక్కుల పరిరక్షణకు అందరూ పాటుబడాలి

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త
మానవ హక్కుల పరిరక్షణకు అందరూ పాటుబడాలని హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి పేర్కొన్నారు. హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు నందం నరసింహారావు ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని స్థానిక కార్యాలయంలో మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాకర్ల సరస్వతి మాట్లాడుతూ 1948లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సార్వత్రిక ప్రకటనను ఆమోదించిన రోజును మానవ హక్కుల దినోత్సవంగా జరుపుకుంటారన్నారు. మానవులందరికీ ఉన్న ప్రాథమిక హక్కులు, స్వేచ్ఛల ప్రాముఖ్యతను తెలియ చేసేందుకు ఏర్పాటు చేసినవే మానవ హక్కుల సంఘాలని తెలిపారు. వివక్ష లేకుండా అందరికీ సమానంగా ఉండే హక్కులు (జీవించే హక్కు, స్వేచ్ఛ, విద్య, పని మొదలైనవి) గురించి అవగాహన కల్పించడం. ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేయడాన్ని ప్రోత్సహిస్తునట్లు ఆమె తెలిపారు. మనిషిగా మనకు ఉన్న హక్కులను గుర్తుచేసే రోజునే మానవ హక్కుల దినోత్సవం అని అంటారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సంఘం అనంతపురం జిల్లా సభ్యులు, హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర జస్టిస్ సభ్యులు కరుణకుమార్, గుత్తా భాస్కర్‌నాయుడు, నాగబాబు, మంగపట్నం శ్రీనివాసులు, విజయ్, రవికుమార్, శ్రీకాంత్, బాలకృష్ణనాయుడు, మహబూబ్‌బాషా, రాధిక కిరణ్, చంద్రకళ, అనసూయమ్మ, అనురాధ, విజయలక్ష్మి, రామతులసి, శంషాద్, పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల వద్దనే చెత్త సేకరణ చేపట్టిన పారిశుధ్య కార్మికులు



చెత్తను సేకరిస్తున్న దృశ్యం

అమడగూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త
అమడుగూరు పంచాయతీ ఏ.కొ త్తపల్లి, ఏ.పుట్లవాండ్లపల్లి గ్రామా ల్లో పారిశుధ్య కార్మికులు బుధవా రం ఇళ్ల వద్దకే వచ్చి చెత్తను సేకరిం చారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు గ్రామస్తులతో మాట్లాడు తూ ఇళ్లలో వుండే చెత్తాచెదారాన్ని తమ వద్ద వున్న గోనెసంచుల్లో వేయాలన్నారు. చెత్తను నిల్వ చేయడానికి షెడ్లు నిర్మించడం జరిగిందన్నారు. తడి చెత్త పొడి చెత్తను వేర్వేరు ప్రాంతాల్లో నిల్వ చేస్తామని వాటిని ఎరువులకు ఉపయోగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ చెత్తను వాహనాల ద్వారా తరలించడం జరుగుతుందన్నాని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు డైమండ్ అంజి, శివ, గంగాద్రి, ఆదినారాయణ, అయ్యప్ప స్వామి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించాలని వేధిస్తున్న యువకుడు పై కేసు నమోదు

చిలమత్తూరు, డిసెంబర్ 10 ప్రభాతవార్త
మండల పరిధిలోని కొడికొండ గ్రామ శివారులో ఓ బాలికను వేధిస్తున్న యువకుడి పై పోలీస్ స్టేషన్ లో బాధిత బాలిక తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మునీర్ అహ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బాలికలు, యువతుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లు తమకు ఫిర్యాదులు వచ్చిన చట్ట పరంగా కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## భూగర్భ జల నిర్వహణపై శిక్షణ కార్యక్రమంలో జి. కృష్ణమూర్తి.

బళ్లారి డిసెంబర్ 10 ప్రభాతవార్త: బెంగళూరులోని నైరుతి ప్రాంత కేంద్ర భూగర్భ జల బోర్డు మరియు కేంద్ర ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని బళ్లారి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ మేనేజ్‌మెంట్ తీగిలీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం సంయుక్తంగా "నీటి వనరుల మ్యాపింగ్, భూగర్భ జల సంబంధిత సమస్యలు మరియు భూగర్భ జల నిర్వహణ" అనే అంశంపై ఒక రోజు శిక్షణ వర్క్‌షాప్ ఇన్‌స్టిట్యూట్ ఆడిటోరియంలో జరిగింది.కేంద్ర భూగర్బ జల బోర్డు ప్రాంతీయ డైరెక్టర్ జి. కృష్ణమూర్తి ఈ వర్క్‌షాప్‌ను ప్రారంభితర్వా తమాట్లాడుతూ, భూగర్భ జల శాస్త్రంలో జరుగుతున్న సాంకేతిక పరిణామాలు మరియు సవాళ్ల గురించి రాష్ట్ర మరియు కేంద్ర భూగర్భ జల శాఖల అధికారులు, విద్యా సంఘం, పరిశోధకులు మరియు విద్యార్థులలో అవగాహన కల్పించడం దీని లక్ష్యమని అన్నారు.బళ్లారి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ మేనేజ్‌మెంట్ తీగిలీ ప్రిన్సిపాల్ డాక్టర్ యడవల్లి బసవరాజ్ ఈ వర్క్‌షాప్‌కు అధ్యక్షత వహించారు."కర్ణాటకలో కేంద్ర భూగర్భ జల బోర్డు కార్యకలాపాల్లు అనే అంశంపై జి. కృష్ణమూర్తి,"బళ్లారి జిల్లాలో వితిశీలీ అధ్యయనాల్లు అనే అంశంపై అసిస్టెంట్ హైడ్రాలజిస్ట్ డాక్టర్ దామెర ఆంజనేయులు,"కర్ణాటకలో వాతావరణ వైవిధ్యం మరియు నీటి మట్టం మరియు నీటి నాణ్యతపై దాని ప్రభావంః అనే అంశంపై డాక్టర్ ఎం. గోబినాథ్,"సుస్థిర భూగర్భ జలాల కోసం గ్రామ స్థాయిలో భూగర్బ జల వనరుల అంచనా మరియు నిర్వహణ్ణ అనే అంశంపై డాక్టర్ జె. దావితురాజ్ ప్రత్యేక ఉపన్యాసాలు ఇచ్చారు.బళ్లారి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ మేనేజ్‌మెంట్ తీగిలీ వైస్ ప్రిన్సిపాల్ మరియు డీన్ డాక్టర్ బి. ఎస్. ఖేనేడ్, గ్రౌండ్ వాటర్ డైరెక్టరేట్ సీనియర్ జియాలజిస్ట్ వి. బసంత్, సైంటిస్ట్‌డి డాక్టర్ జె. దావితురాజ్, సైంటిస్ట్‌సి డాక్టర్ ఎం. గోబినాథ్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మహమ్మద్ ఖలీద్.ఎస్ మరియు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ న్యాయమూర్తి కె.జి. శాంతి.ప్రజలు పెండింగ్‌లో ఉన్న మరియు రాజీపడగల వివాదాలను పరిష్కరించుకోవాలి

.బళ్లారి డిసెంబర్ 10 ప్రభాతవార్త: జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవల అధికారుల ఆదేశాల మేరకు, ఈ సంవత్సరం చివరి జాతీయ లోక్ అదాలత్‌ను డిసెంబర్ 13న బళ్లారి జిల్లా న్యాయ సేవల అథారిటీ నిర్వహిస్తుంది. ప్రజలు తమ పెండింగ్‌లో ఉన్న మరియు రాజీపడగల వివాదాలను పరిష్కరించుకోవాలని ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవల అథారిటీ చైర్మన్ కె.జి. శాంతి అన్నారు. నగరంలోని తాలూర్ రోడ్డులోని కొత్త జిల్లా కోర్టు సముదాయంలోని మొదటి అంతస్తులోని వీడియో హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్ న్యాయవ్యవస్థలో ఒక భాగం. రెండు పార్టీల పరస్పర సయోధ్యకు మరియు వేగవంతమైన న్యాయం కోసం జాతీయ లోక్ అదాలత్ కూడా సహాయపడుతుంది. బళ్లారి జిల్లాలో అదాలత్ రోజున 15 బెంచీలు అదాలత్‌లను నిర్వహిస్తాయని మరియు ఆ రోజు పరిష్కరించగల వివిధ కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించవచ్చని మరియు కోర్టు రుసుములను తిరిగి చెల్లిస్తామని ఆయన అన్నారు. వైవాహిక, కుటుంబ, మోటారు ప్రమాదం, అగౌరవ చెక్కు, వాణిజ్య, సేవా కేసులు మరియు చర్చించదగిన, వినియోగదారుల వివాదాలు, దీళిగి, భాగస్వామ్యం, రవాణా మరియు ఇతర సివిల్ కేసులు సహా అన్ని కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవచ్చు. దీనివల్ల డబ్బు మరియు సమయం ఆదా అవుతుందని మరియు ప్రజలు ప్రశాంతమైన జీవితాన్ని గడపడానికి వీలు కలుగుతుందని ఆయన అన్నారు.లోక్ అదాలత్‌లో, ప్రజలకు సులభంగా, త్వరగా మరియు తక్కువ ఖర్చుతో న్యాయం అందించబడుతుంది. దీనివల్ల కోర్టుపై భారం తగ్గుతుంది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై దృష్టి సారించామని ఆయన అన్నారు.డిసెంబర్ 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ఈ తగ్గింపు ఇవ్వబడింది. ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. జిల్లా న్యాయ సేవల అథారిటీ సభ్య కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి రాజేష్ ఎన్. హోసమానేతో సహా జిల్లా కోర్టు అధికారులు మరియు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రెండు రోజులపాటు రైల్వే గేట్లు మూసివేత

ముదిగుబ్బ డిసెంబర్ 10. ప్రభాతవార్త. కుటాగుళ్ల సమీపంలో ఉన్న రైల్వే గేటును డిసెంబర్ 13 .14 తారీకుల్లో మూసివేయునున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ లెవెల్ క్రాసింగ్ గేట్ నెంబర్ 41 రైల్వే కిలోమీటర్ 64/12. 13 వద్ద డిసెంబర్ 13. 14 తారీకుల్లో రైల్వే క్రాసింగ్. ట్రాక్ మైంటైన్స్ వర్క్ తోపాటు వివిధ తనిఖీలు శీలీది శిజూ_వ్వి శివం మాతో తెలియజేశారు. ద్విచక్ర వాహనాలు మరియు ఆటోలు నారాయణమ్మ బ్రిడ్జి మీదుగా మళ్లించడం జరిగిందని రైల్వే అధికారులు తెలిపారు ప్రయాణికులకు రెండు రోజులపాటు ఇబ్బంది కలుగజేసినందుకు ప్రయాణికులు అర్థం చేసుకోవాలని రైల్వే అధికారులు కోరారు

## పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌ను కలిసిన జనసైనికులు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 10 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన కళ్యాణం శివ శ్రీనివాసరావును మంగళగిరి పార్టీ కార్యాలయంలో తాడిపత్రి జనసైనికులు మర్యాదపూర్వ కంగా కలిసి శుభాకాంక్షలు తెలి పారు. ఈ సందర్భంగా రాయ లసీమ ఎలక్షన్ జోనల్ కమిటీ ఆటో ప్ర సాద్, జనసేన పార్టీ జిల్లా కార్యనిర్వహణ కమిటీ అచ్చుకట్ల అల్తాఫ్‌లు ఆయనను ప్రత్యేకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందచేసి శుభాకాం క్షలు తెలిపారు.


పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

# పీఏబీఆర్ నుండి దిగువకు 460 క్యూసెక్కుల నీరు..!

**- గండి నేపథ్యంలో కూడి కాలువకు నీటి విడుదల నిలిపివేత**
**- జలాశయంలోకి 250 క్యూసెక్కులకు పడిపోయిన ఇన్‌ఫ్లో**

ఉరవకొండ, డిసెంబరు 10 ప్రభాతవార్త


పీఏబీఆర్ డ్యాం రెండు స్పిల్‌వే గేట్ల ద్వారా నీరు దిగువకు వెళుతున్న దృశ్యం

డాక్టర్ కె.ఎస్.పెన్నఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి బుధవారం రెండు స్పిల్‌వే గేట్ల ద్వారా దిగువన ఎంపీఆర్‌కు 460 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని డ్యాం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎం.వెంకటరమణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ముత్యాలప్ప, గంగమ్మ, లక్ష్మిదేవి, రేణుక తెలిపారు. డ్యాం పూర్తి నీటి సామర్థ్యం 11.000 టీఎంసీలు (443.000మీటర్లు) కాగా ప్రస్తుతం డ్యాంలో 5.180 టీఎంసీలు (435.450 మీటర్లు) ఉందన్నారు. డ్యాంలోకి ఇన్‌ఫ్లో తగ్గిన నేపథ్యంలో ఒక స్పిల్‌వే గేటును దించినట్లు తెలిపారు. ప్రస్తుతం డ్యాంలోని 250 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా హెచ్ఎల్సీ మోపిడి లింగ్ ఛానల్ ద్వారా 150 క్యూసెక్కులు, హంద్రీనీవా జీడిపల్లి జలాశయం ద్వారా 100 క్యూసెక్కుల నీరు వస్తోందన్నారు. డ్యాం నుండి 800 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతుండగా రెండు స్పిల్‌వే గేట్ల ద్వారా 460 క్యూసెక్కులు, ఎంపీఆర్‌కు 150 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తికి 110 క్యూసెక్కులు, తాగునీటి అవసరాలకు 55 క్యూసెక్కులు, ఎవబరేటింగ్/గ్యాలరీ దా వ్రా 25 క్యూసెక్కులు ఉండగా కుడి కాలువకు భారీ గండిపడిన నేపథ్యంలో నీటి విడుదలను పూర్తిగా నిలిపివేయడం జరిగిందని వివరించారు.

# నేడు ఎంపిపి ఉప ఎన్నిక

**- ఎన్నికల ఏర్పాట్లు పూర్తి- ఎంపిపి ఉప ఎ న్నిక లాంఛనమేనా..!**

రామగిరి, డిసెంబర్ 10 ప్రభాతవార్త


ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్న పోలీసులు, ఎన్నికల అధికారులు


వాహనాలను పరిశీలిస్తున్న పోలీసులు

రామగిరి ఎంపిపి ఉప ఎన్నిక గురువారం నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఎన్నికల ఏర్పాట్లను ఎన్నికల అధికారి సంజీవయ్య, ఎంపిడిఓ గంగావతి, సీఐ శ్రీధర్, ఎస్ఐ సుధాకర్ యాదవ్‌లు పర్యవేక్షించారు. ఎన్నికల నిర్వహణకు పటిష్ఠంగా బారికేట్లు ఏర్పాటు చేసి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా వాహనాల తనిఖీలు కూడా చేపట్టారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని అధికారులు తెలిపారు. కాగా ఎంపిపి ఉప ఎన్నిక లాంఛనమేనని తెలుస్తోంది. ఇప్పటికే వైసిపికి చెందిన ఎంపిటిసిలు ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు వైసిపి నాయకులు ప్రకటించారు. ఎంపిపి అభ్యర్థి మహిళకు రిజర్వు కావడంతో టిడిపిలోకి చేరిన కుంటిమద్ది ఎంపిటిసి కప్పల సాయిలీల ఎంపిపిగా ఎన్నికయ్యే అవకాశం ఉంది. ఆమె మంగళవారం టిడిపిలోకి చేరుతున్నట్లు ప్రకటించినట్లు తెలిసిందే. దీంతో ఆమె ఎంపిపిగా ఎన్నికయ్యే అవకాశం ఉంది. మొత్తం 10 ఎంపిటిసిలుండగా అందులో ఎంపిపిగా ఉన్న మీనిగ నాగమ్మ మృతి చెందడంతో 9 మంది ఎంపిటిసిలున్నారు. వీరిలో ఇప్పటికే ఇద్దరు టిడిపిలోకి, ఒకరు జనసేన పార్టీలోకి చేరారు. మరొకరు టిడిపి ఎంపిటిసి ఉన్నారు. రేపు ఈ ఎన్నికకు నలుగురు సభ్యులు హాజరైతే ఎంపిపి ఎన్నిక లాంఛనంగా జరిగిపోతుంది. వైసిపి సభ్యులు బాయి కాట్ చేస్తున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. ఉదయం 10 గంటల నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవుతుందని మొదట సభ్యులతో సమావేశం అనంతరం ఎన్నిక జరుగుతుందని అధికారులు తెలిపారు.

# ప్రజలకు అందుబాటులో విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మించండి

వజ్రకరూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త


జిల్లా కలెక్టర్‌కు సమస్యలను వినిపిస్తున్న మోహన్ రావ్

గ్రామ శివారు ప్రాంతాలలో కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండేలా విలేజ్ హెల్త్ క్లినిక్ ను నిర్మించాలని కలెక్టర్ ఆనంద్‌కు తెలుగుదేశం పార్టీ నాయకుడు మోహన్ రావు వినతిపత్రం అందించాడు. మండలంలోని కొనకొండ్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ ను జిల్లా కలెక్టర్ ఆనంద్ బుధవారం సందర్శించి నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు ఆయనను కలిసి గ్రామంలోని వివిధ సమస్యలపై వినతిపత్రం అందించారు. ప్రధానంగా నూతనంగా మంజూరైన విలేజ్ హెల్త్ క్లినిక్ ను గ్రామ శివారు ప్రాంతల కాకుండా చెన్నమ్మమఠంవద్ద ఉన్న ఖాళీస్థలంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఇల్లు లేనటువంటి నిరుపేదలకు ఇంటి స్థలాలను మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో అధిక భాగం రాత్రినేల కావడంతో వ్యక్తిగతమరుగుదొడ్లనిర్మాణం కష్టతరంగామారిందని, సామూహిక మరుగుదొడ్లను ప్రభుత్వమే నిర్మించి ఇచ్చేలా చూడాలని కోరారు. గ్రామంలో వీధి దీపాలు, విద్యుత్ సభలు కొరత అధికంగా ఉందని సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా గ్రామంలో త్రాగునీటి సమస్య నెలకొందని ప్రత్యేక చొరవ చూపి గ్రామంలో నీటి ఎద్దడిని నివారించాలని కోరారు. సంబంధిత అధికారులు ఆదేశించి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.

# చేపట్టిన పనులను గడువులోగా పూర్తి చేయాలి ఏపీఓ ఓబులప్ప



సిబ్బందితో మాట్లాడుతున్న ఏపీవో ఓబులప్ప

రొళ్ల డిసెంబర్10 ప్రభాతవార్త:

మండలవ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో 202425 ఆర్థిక సంవత్సరంలో ఉపాధిహామీపథకం ద్వారాచేపట్టిన పనులగడువు సమీపిస్తోందనీ క్షేత్రస్థాయిలో పనులు పూర్తిచేసేందుకు క్షేత్రస్థాయి సహాయకులు చర్యలు తీసుకోవాలని ఏపీఓ ఓబుల్లప్ప ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల పరిషత్ సమావేశమందిరంలో ఉపాధిహామీసిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నిత్యం కూలీలు పనికి వచ్చేలా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఉపాధి పనుల ద్వారా చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేసి వేగం పెంచాలన్నారు. వ్యవసాయ అనుబంధమైన పనులతోపాటు ప్రజల కనీస వసతులు కల్పించేందుకు చేపట్టిన వాటిని పూర్తిచేసేలా కసరత్తు చెయ్యాలన్నారు. ఉపాధిహామీ కింద ప్రధానంగా పశువుల పాకలు, పౌల్ట్రీషెడ్లు, గ్రామీణ రహదారులు, నర్సరీలు, ఫాంపాండ్లు, నీటికుంటలు, సీసీ రహదారులు, పంచాయతీ కార్యాలయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కోర్టు ప్రాంగణంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం


మాట్లాడుతున్న జడ్జి ఆర్. అశోక్ కుమార్

మడకశిర డిసెంబర్ 10 ప్రభాతవార్త:

అంతర్జాతీయ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టు ప్రాంగణం లో లీగల్ లిటరసీ క్యాంప్ ను జడ్జి ఆర్. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవహక్కుల గురించి జడ్జి ఆర్. అశోక్ కుమార్ వివరించారు. అలాగే ఈ నెల 13 వ తేదీ వచ్చే లోక్ అదాలత్ లో రాజి పడదగు కేసుల ను పరిష్కరించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కక్షిదారులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా మండల నాయకులు

అమరాపురం డిసెంబర్ 10 ప్రభాతవార్త


పాల్గొన్న అమరాపురం మండల వైకాపా నాయకుల దృశ్యం

మండలం నుండి వైకాపా నాయకులు మడకశిరలో జరిగిన కోటి సంతకాలు చేసిన కరపత్రాలను జిల్లా కేంద్రానికి తరలించే కార్యక్రమంలో బుధవారం అమరాపురం మండల నాయకులు తరలి వెళ్లారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్, హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్‌రెడ్డి ,వీరి పర్యవేక్షణలో నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం మరియు కోటి సంతకాల కార్యక్రమాన్ని గత రెండు నెలల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టిన ప్రజా ఉద్యమంలో భాగంగా మడకశిర నియోజకవర్గంలో సంతకాలు చేసిన కరపత్రాలను బుధవారం మడకశిర నుండి జిల్లా కేంద్రానికి తరలించే కార్యక్రమం నిర్వహించినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి, రాష్ట్ర వైకాపా బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు ,రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి ,శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి జి బి శివకుమార్ ,శ్రీ సత్య సాయి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ రంగారెడ్డి ,జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు నరసింహ మూర్తి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శిఎ.నారాయణ, మండల కన్వీనర్ త్రిలోకనాథ్, ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు ఉప్పరపల్లి శివన్న,మాజీ సర్పంచ్ పేలుబండ ప్రసాద్, ఉదుగూరు ఆటో తిప్పయ్య, వీరాపురం సురేష్, చిట్నడుకు రాజేష్, మల్లికార్జున,మారుతి ప్రసాద్,రంగనాథ, చేతన్ గౌడ, మండల కన్వీనర్లు, పంచాయతీ కన్వీనర్లు, పార్టీ ఎంపీటీసీ, సర్పంచ్ లు, వార్డుమెంబెర్స్, వైయస్సార్సీపి కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు

# టింబక్టు కలెక్టివ్ సంస్థ, ఆధ్వర్యంలో రైతులకు, స్ప్రింక్లర్స్ పంపిణీ

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 10 ప్రభాతవార్త


రైతులకు ఉచితంగా స్ప్రింక్లర్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

టింబక్టు కలెక్టివ్ సంస్థ, ఆధ్వర్యంలో బుధవారం, రైతులకు ఉచితంగా, స్ప్రింక్లర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం స్థానిక చింతవనం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా టింబక్ కలెక్టివ్, చెలిమి కార్యక్రమంలో భాగంగా గ్రామపరిధిలో బలమైన ప్రజా సంఘాలని ఏర్పాటు చేసి వాటి ద్వార నీటి వనరుల మరమ్మత్తులు అలాగే సేంద్రియ వ్యవసాయం నిర్వహణ చేస్తున్నది తక్కువ నీటితో వ్యవసాయం చేయాలి అని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకులు మేరి వట్టమట్టం మాట్లాడుతూ.. రైతులకు ఇచ్చిన ఈ ఇన్ పుట్‌ని ఉపయోగించుకొని పంటలు సేంద్రియగా పడించాలి అని పిలుపునిచ్చారు. చేన్నేకొత్తపల్లి మండలంలోని ముష్టి కోవెల గ్రామా పంచాయతిలో మూడు గ్రామాలకు, రామగిరి గ్రామంలో మొత్తం 46 మందికి ఇవ్వడం జరిగింది. మొత్తం డబ్బులు చూసుకుంటే 13 లక్షలు ఇందులో ప్రభుత్వం సగం సబ్సీడి పోను 6.5 లక్షలు ఇందులో ప్రజల బాగా స్వామ్యం 2 లక్షలు మిలిగిన మొత్తం 4.5 లక్షలు సంస్థ చెల్లించి ఇవ్వడం జరిగింది ఈ ఇన్ పుట్ వలన 145 ఎకరాలకు లబ్ది చేకూరుతుంది. ఈ కార్యక్రమంలో టింబక్టు కలెక్టివ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య, రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ మేనేజర్ పేరూరి శ్రీకాంత్, రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ కె.రవి, సేంద్రియ వ్యవసాయ కోర్డినేటర్ సన్నప్పయ్య, సేంద్రియ వ్యవసాయ మేనేజర్ గొంది మహేష్, ఎంటర్ ప్రైసెస్ మేనేజర్ రమేష్ కుమార్ అడ్మిన్ మేనేజర్ దుహిత, మిలిత మేనేజర్ జయశ్రీ, కార్యకర్తలు, శెట్టిపల్లెప్ప, ముత్యాలప్ప, గంగాధర్, సునదమ్మ, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్,రైతులు, పాల్గొన్నారు.

# పంట వ్యర్థాల వినియోగంపై అవగాహన

అగళి, డిసెంబర్ 10 ప్రభాతవార్త


అవగాహన కల్పిస్తున్న ఏఓ నాగరాజు

మండల పరిధిలోని ఇనగలూరు, తొనసనపల్లి గ్రామాల రైతులకు పొలంలో కలియ తిరుగుతూ పంట వ్యర్థాలపై ఏఓ నాగరాజు అవగాహన కల్పించారు. పంట వ్యర్థాల భూమికి సహజ పోషకాలని వాటిని కాల్చితే నష్టం. భూమిలో కలియదున్నితే లాభం అని రైతులకు తెలిపారు. పంట అవశేషాలు కాల్చడం వల్ల కార్బన్ శాతం తగ్గిపోతుందని, అలా కాల్చడం ద్వారా వచ్చే ధూళి, పొగ వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. నేల ఉపరి తలం నుంచి ఒక సెంటీమీటర్ లోపలి వరకు ఉష్ణోగ్రత 8 డిగ్రీలు పెరిగి నేలలో పంటకు మేలు చేసే బ్యాక్టీరియా, ఫంగస్ నాశనమవుతాయి. కాల్చివేత వల్ల వెలువడే కార్బన్ డయాక్సైడ్, మీథేన్, నైట్రస్, ఆక్సైడ్‌ల వల్ల వాతావరణంలో వేడి అధికమవుతుంది. ఒక టన్ను పంట వ్యర్థాలు కాల్చడం వల్ల నేల ఉపరి తలంలో 5.5 కిలోల నత్రజని, 2 కిలోల బాస్వరం, 2.5 కిలోల పొటాష్, ఒక కిలో సేంద్రీయ కర్బనం నష్టపోతామని అలాగే పంట అవశేషాలను పశువులకు మేతగా బెడ్డింగ్ పదర్థాంగా వాడుకోవచ్చు. కంపోస్టు తయారీలో మూల పదార్థంగా బయోగ్యాస్‌గా ఇథనాల్ తయారీలో పుట్టగొడుగుల పెంపకంలో బయోచార్ తయారీలో ప్రాక్టికల్ బోర్డులుగా ఉపయోగపడుతాయన్నారు. నేలలో తేమను పరీక్షించే మల్చింగ్‌గా ఉపయోగించ వచ్చు. పంట అవశేషాలలో నత్రజని, బాస్వరం, పొటాషియం, సూక్ష్మపోషకాలు ఉంటాయి. ఈ అవశేషాలను సూక్ష్మజీవుల కన్సార్సియంగా ఉపయోగించి ఎరువుగా వాడితే భూ భౌతిక స్థితి మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# మానవహక్కుల పరిరక్షణలో ప్రపంచానికి భారత్ ఆదర్శం కావాలి

**జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్**

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 10, ప్రభాతవార్త


సమావేశంలో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి

మానవహక్కుల పరిరక్షణకు భారత్ ప్రపంచానికి ఆదర్శం గా నిలవాలని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ పిలుపునిచ్చారు. బుధవారం పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి ప్రాంగణం లో మానవ హక్కుల దినోత్సవం జూనియర్ సివిల్ జడ్జి అధ్యక్షతన ఘనంగా జరిగింది. భారత్ లో భిన్న మతాలు భిన్న జాతులు,భిన్న సంస్కృతుల సమ్మేళనంతో లోకికరాజ్యం గా ఫరీడవిల్లుతోందన్నారు.పౌరుల రక్షణకోసం రాజ్యాంగంలో అనేక చట్టాలు రూపొందించబడ్డాయన్నారు. వాటిఅమలుకు అనేక వ్యవస్థలు కూడా ప్రజల పక్షాన నిలబడుతున్నాయని తెలిపారు. అయితే మానవ హక్కుల పరిరక్షణ సవ్యంగా కొనసాగాలంటే పౌరులు తమకు కల్పించిన రక్షణ చట్టాలను ఒకవైపు సమర్థవంతంగా వినియోగించుకుంటూ మరొకవైపు రాజ్యాంగం కల్పించిన బాధ్యతలను కూడా అదే కోవలో పాటిస్తే మానవహక్కులకు ఎలాంటి నష్టం కలుగబోదని ఆయన హితవు పలికారు. వాస్తవంగా ఈవాల ప్రపంచంలో అనేక దేశాలు జాతుల మధ్య విద్వేష పూరిత చర్యలు ప్రాణహానికి దోహదం కలిగిస్తున్నాయన్నారు.అలాంటి విద్వేషపూరిత చర్యలకు భారత్‌లో అవకాశం లేదన్నారు.అందువల్లనే విశ్వశాంతి కి భారత్ వేదికగా నిలవడంతో పాటు మానవహక్కుల పరిరక్షణకు ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఎక్కడైతే మానవహక్కులు చక్కగా అమలవుతున్నావో అక్కడ సమాజంకూడా శ్రేయోదాయకంగా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, న్యాయవాదులు అథావుర్ రెహమాన్, లెక్కల యధుభూషణ,నాగేంద్ర, కృష్ణప్రసాద్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విధులను బహిష్కరించిన న్యాయవాదులు ..


న్యాయవాది పైన దాడిని ఖండిస్తూ న్యాయవాదులు నిరసన చేసిన దృశ్యం.

మడకశిర టౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త

దూపురంలోని న్యాయవాది అబ్దుల్ రహీం పై వన్ టౌన్ సీఐ దాడినీ నిరసనగ న్యాయవాదులు బుధవారం తమ విధులను బహిష్కరించి దాడిని తీవ్రంగా ఖండించారు . న్యాయవాది పైన దాడి చేయడం హేయమైన చర్య అని దుయ్యబట్టారు. హైకోర్టు తీర్పులు స్పష్టంగా ఉన్నప్పటికీ సివిల్ దావాలో పోలీసుల జోక్యం ఉండకూడదు అని హైకోర్టు పలుమార్లు స్పష్టం చేసిన పోలీసులు అందుకు భిన్నంగా సివిల్ దావాలో జోక్యం చేసుకుంటున్నారని న్యాయవాదులు ఖండించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు అశ్వత్తనారాయణ. న్యాయవాదులు హెచ్ఎస్ నారాయణ గౌడ్.వైసీ గోవర్ధన్ రెడ్డి. రాధాకృష్ణ. ఉమేష్ చంద్ర. రఘునాథ శాస్త్రి. మురళీకృష్ణ. లోకేష్.రాజన్న. త్రిలోక్. హెచ్ ఎస్ కిష్టప్ప. సురేష్. రాజు.న్యాయవాదులందరూ పాల్గొన్నారు.

# రెవెన్యూ కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరం

గుత్తి, డిసెంబర్ 10 ప్రభాతవార్త


తహశీల్దార్‌కు కిట్టు అందజేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో బుధవారం గ్రామ రెవెన్యూ సహాయకులు, రెవెన్యూ సిబ్బంది సౌకర్యార్థం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పుణ్యవతి ఆధ్వర్యంలో వైద్యులు వెంకటేష్, వెంకటరమణలు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం ఫిజియోథెరపీ పట్ల అవగాహన కల్పించారు. తదుపరి రెవెన్యూ కుటుంబాలకు ఉచితంగా బిపి, షుగర్, గుండె పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హనుమాన్‌ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ ఆనంద్, విఆర్‌ఒలు సురేంద్ర, నాగరాజు, వీఆర్ఏలు చిరంజీవి, నారాయణస్వామి, సుధాకర్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# నెలగొండ సర్పంచును పరామర్శించిన నైరుతిరెడ్డి


సర్పంచు భాగ్యమ్మను పరామర్శిస్తున్న నైరుతిరెడ్డి

గుంతకల్లు, డిసెంబర్ 10 ప్రభాతవార్త

అనారోగ్యం కారణంగా పట్టణంలోని పద్మావతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నెలగొండ వైఎస్ఆర్‌సిపి సర్పంచు పాటిల్ భాగ్యమ్మను ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య విషయాలను డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఆమె వెంట నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ పాటిల్ జయరాంరెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు అబ్దుల్‌బాసిద్, తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులు, వృద్ధులకు దుప్పట్లు అందజేత

**- విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పంపిణీ**


దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

గోరంట్ల, డిసెంబర్ 10 ప్రభాతవార్త

పట్టణంలో అన్నపూర్ణ ఆదినారాయణస్వామి నివాసంలో వృద్ధులు, దివ్యాంగులకు బుధవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీచేశారు. చలికాలంలో వృద్ధులు,దివ్యాంగులు చలికిఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో విశ్వహిందూపరిషత్ అన్నపూర్ణ మెస్ ఆదినారాయణస్వామి, శ్రీనివాస్‌గుప్తా, రమేష్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి, ఎంపిడిఓ కమలాబాయి, శ్రీమారెమ్మదేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ బి.దేవిరాజుస్వామి, రిటైర్డ్ తహశీల్దార్ చలపతి, డాక్టర్ శ్రీనివాసరావు, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నరేంద్ర, భజరంగ్‌దళ్ జయసింహ, తదితరులు హాజరై వృద్ధులు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించండి

**రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి**

కొత్తచెరువు డిసెంబర్ 10 ప్రభాతవార్త


మధ్యాహ్న భోజనం యొక్క నాణ్యతను రుచిని పరిశీలిస్తున్న ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి

విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ సభ్యులకు రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి సూచించారు రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంజిమల దేవి జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం కొత్తచెరువు లోని జిల్లా పరిషత్ బాలుర బాలికల ఉన్నత పాఠశాలలను అంగనవాడి కేంద్రాల ను సందర్శించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీనగర్ ఎంపీపీ పాఠశాల ను మొదటిగా సందర్శించారు అక్కడ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం యొక్క నాణ్యత రుచి శుభ్రతను పరిశీలించి భోజనం చాలా బాగుందన్నారు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు అనంతరం ఏజెన్సీ వారిని ప్రశంసించి సన్మానించారు అలాగే పాఠశాల సిబ్బందిని అభినందించారు తదుపరి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల సందర్శించి విద్యార్థులతో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా.. లేదా అని ఆరా తీశారు .భోజనం నాణ్యత రుచి ఎలా ఉంది అని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ సంకల్పాన్ని కట్టుదిట్టగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు అనంతరం అంగన్వాడి సెంటర్లను సందర్శించి కేంద్ర నిర్వహణ రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు పెనుగొండ డిప్యూటీ డిఈఓ జాన్ రెడ్డప్ప ఎంఈఓ లు జయచంద్ర, సోమశేఖర్ నాయుడు, ఎడి2 వైవి మోహన్ హెచ్ఎం గోపాల్, సిడిపిఓ జయంతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత భారతి తదితరులు పాల్గొన్నారు.

# తుంగోడు, వెలిదెడకల గ్రామాల్లో పొలం పిలుస్తోంది

సోమందేపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త


రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి

మండల కేంద్రంలోని తుంగోడు , వెలిదడకల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిణి విజయభారతి మాట్లాడుతూ రాగి,వరి, మొక్కజొన్న , వేరుశెనగ పండిస్తున్న రైతులు ఎరువులు , మందులు వేసే సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, ఎంత మోతాదులో, ఏ సమయంలో మందులు పిచికారి చేయాలి అనే సూచనలు చేశారు. రబీ సీజన్లో సాగు చేసిన పంటలకు రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి రైతులు తప్పనిసరిగా ఈపంట నమోదు చేసుకోవాలని తెలిపారు.అలాగే ప్రభుత్వం రైతుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన తిశితిలీలీ (ఎ.పి. ఎయిమ్స్) ఆప్ ఉపయోగాల గురించి వివరించారు. ఈ ఆప్‌ద్వారా వ్యవసాయశాఖ సేవలను సులభతరంచేసిందని రైతులు ఆధార్‌తో లాగిన్‌అవటంవల్ల రైతుకు సంబంధించిన అన్ని వివరాలు పొందుపరచడంతో పాటు, ప్రస్తుతం సాగు చేసిన పంటలు నమోదు చేసుకుంటే దశల వారీగా ఆ పంటలో అవలంబించవలసిన పద్ధతులు, ఆశించే చీడపీడలు, వాడవలసిన మందుల గురించి ముందుగానే నోటిఫికేషన్‌ద్వారా సమాచారం అందజేయబడు తుందని మరియు ప్రస్తుతం వ్యవసాయ అనుబంధ శాఖలలో అమలులో ఉన్న పథకాల వివరాలు కూడా స్వయంగా తెలుసుకునే వీలుంది, కావున రైతులు మొబైల్ లో ఈ యాప్ ని ఇన్స్టాల్ చేసుకోవాలని కోరారు. అనంతరం పలువురు రైతు పొలాలను సందర్శించి తగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ రెడ్డి ,రామిరెడ్డి ,అశ్వర్థ రెడ్డి, రామచంద్ర ,రాజశేఖర్,తినివీ అలేఖ్య, లీశినివీ ధనుంజయ మరియు ఆయా గ్రామాల రైతు సోదరులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ఆర్డీఓ కు యుటిఎఫ్ వినతి

పెనుకొండ డిసెంబర్ 10 (ప్రభాతవార్త)


ఆర్డీఓకు వినతి పత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీం కోర్టులో వెంటనే రివ్యూ పిటిషన్ వేయాలని అదేవిదంగా పార్లమెంటులో ఆర్ టి ఈ యాక్ట్ ను అమెండ్మెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ యూ.టి.ఎఫ్ పెనుకొండ డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం పెనుకొండ ఆర్డీవో కార్యాలయం ఎదురుగా నిరసన దీక్ష ను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న యుటిఎఫ్ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర మాట్లాడుతూ 2010 కి ముందు నియామకమైన ఇన్ సర్వీస్ టీచర్ల అందరికీ టెట్ నుంచి బేషరతుగా మినహాయించాలని, అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా సింగిల్ టీచర్ల సమస్యల ను పరిష్కరించాలని జూన్‌లో బదిలీ అయినటువంటి ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, ప్రభుత్వం చేపడుతున్నటువంటి పదవ తరగతి వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ హాలిడేస్ లను, పండుగ దినాలను మినహాయించాలను డిమాండ్ చేశారు. అనంతరం పెనుకొండ ఆర్డిఓఆనంద్ కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా యుటిఎఫ్ నాయకులుమాట్లాడుతూ ప్రభుత్వంఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఈ నెల 18వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదురుగా ధర్నా చేయడం జరుగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్ జిల్లా కార్యదర్శులు నరేష్ కుమార్ ,నారాయణస్వామి , సీనియర్ నాయకులు రమేష్ , నరసింహులు, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపేంద్ర ,రవీంద్రనాథ, గంగాధర్ ,మారుతీ, అశ్వత్థప్ప, రామకృష్ణా నాయక్, సోమశేఖర్, గోవిందప్ప, హసీనా బేగం, ఆది దినేష్, హిదయతుల్లా, అశోక్ కుమార్, సత్యమయ్య, శ్రీకాంత్, ప్రభాకర్, చిన్న వెంకటేశులు, పోతులయ్య, గౌరమ్మ, భువనేశ్వరి, రాధామణి, వెంకటేష్, పెద్ది రాజు , వెంకటా నాయక్, అశోక్, పాల్గొన్నారు.

# రైల్వే కోఆపరేటివ్ సొసైటీ తనిఖీ..

**రైల్వే చీఫ్ పర్సనల్ అధికారి రమణారెడ్డి**

గుంతకల్ రైల్వే, డిసెంబర్ 10 ప్రభాతవార్త :

గుంతకల్ రైల్వే డివిజన్ చీఫ్ పర్సనల్ అధికారి (ఇండస్ట్రియల్ ) ఎస్ రమణారెడ్డి గుంతకల్లు డివిజన్లోని వార్షిక తనిఖీల్లో భాగంగా గుంతకల్లులో కోఆపరేటివ్ సొసైటీని రైల్వే ఉద్యోగుల కొరకు ఏర్పాటు చేసిన గ్యాస్ గోడౌన్ ఆఫీసును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు లో రైల్వే ఉద్యోగుల కొరకు ఏర్పాటు చేసిన గ్యాస్ వినియోగదారుల కొరకు రైల్వే నిర్వహిస్తుందన్నారు. గ్యాస్ వినియోగదారుల లావాదేవులన్నీ ఆన్లైన్ లో పొందుపరచాలని మరియు ఫోన్ పే గూగుల్ పేలాంటి పేమెంట్ నిర్వహించాలన్నారు. వినియోగదారులకు సేవలు అందించాలన్నారు. వినియోగదారులకు ఎటువంటి సేవలు అందించకపోతే కఠిన చర్యలు చేపడతామని వారు తెలిపారు. సకాలంలో వినియోగదారులకు గ్యాస్ సిలిండర్లు అందేలా చూడాలని ఉద్యోగస్తులకు సూచించారు. వినియోదారుల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసిన ఉద్యోగులపై చర్యలు చేపడతామన్నారు.

## పప్పుశెనగకు శెనగపచ్చ, రబ్బరు, లద్దె పురుగు సోకే అవకాశం

- పెద్దముష్టూరు 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఏవో బి.రామకృష్ణుడు

ఉరవకొండ, డిసెంబరు 10 ప్రభాతవార్త



పొలం పిలుస్తోంది కార్యక్రమం దృశ్యం

రబీ పంట కాలంలో సాగైన పప్పు శెనగ పంట 40 రోజుల కాల వ్యవధిలో ఉందని పంటకు శెనగపచ్చ, రబ్బరు, లద్దె పురుగు సోకే అవకాశం ఉన్నందుకు రైతులు నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి బి.రామకృష్ణుడు సూచించారు. మండల పరిధిలోని పెద్దముష్టూరు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి కంది పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో బి.రామకృష్ణుడు మాట్లాడుతూ పురుగుల నివారణకు ఐదు శాతం వేప గింజల కషాయాన్ని వాడాలన్నారు. వేప గింజలు 5 కేజీలు, 100 లీటర్ల నీరు, అరకేజీ కుంకుడుకాయలు తీసుకొని నీడలో బాగా ఎండిన, పైపొట్టు తీసిన 5కేజీల వేప గింజలను మెత్తగా రుబ్బి పిండి చేసుకోవాలన్నారు. వేప పిండిని ఒక గుడ్డలో కట్టి 10 లీటర్ల నీటిలో 12 గంటలు నానబెట్టాలన్నారు. తరువాత ఆ నీటిలో మూటను ముంచి పెట్టుకుని 15 నుంచి 20 నిమిషాలపాటు ద్రావణాన్ని పిండి కషాయాన్ని సేకరించాలన్నారు. ఈ ద్రావణాన్ని పల్చటి గుడ్డతో వడబోసుకొని ద్రావణాన్ని అరకిలో కుంకుడుకాయల రసాన్ని కలపాలన్నారు. వేప ద్రావణాన్ని 100 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరం పొలంలో సాయంత్రం సమయంలో పంటపై పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ ద్రావణాన్ని రసం పిల్చే చిన్న పురుగుల నివారణకై నారుమడిలో వాడుకోవచ్చన్నారు. ఈ ద్రావణం పురుగుల గుండ్లు పొదగకుండా నివారిస్తుందన్నారు. ఈ సందర్భంగా రైతులకు అన్నదాత సుఖీభవ–పీఎం కిసాన్, యంత్ర పరికరాల రాయితీ తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## హక్కులను తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలి

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ
- ఘనంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

ఉరవకొండ, డిసెంబరు 10 ప్రభాతవార్త




కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ



హాజరైన విద్యార్థులు

భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులను తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రాజనీతి శాస్త్రం అధ్యాపకులు ఎం.సిరాజ్ అలీఖాన్ అధ్యక్షతన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥డి.ఆదినారాయణ మాట్లాడుతూ రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం, భావ వ్యక్తీకరణ లాంటి హక్కులను కల్పించిందని వాటిని సరైన పద్ధతిలో వినియోగించుకొని ఉత్తమ పౌరులుగా జీవించాలన్నారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఎం.సిరాజ్ అలీఖాన్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలలో ప్యారిస్ నగరంలో జరిగిన సమావేశంలో 1948 డిసెంబరు 10న మానవ హక్కులను వెల్లడించారన్నారు. ఎకనామిక్స్ అధ్యాపకులు డా॥బి.అయ్యన్న మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం హక్కులను వివిరించారు. ఈ కార్యక్రమంలో హిస్టరీ అధ్యాపకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాపు రామచంద్రారెడ్డి

కళ్యాణదుర్గం, డిసెంబర్ 10 ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి

రాజకీయాలలో విలువలు పాటించిన నేతగా స్వచ్ఛమైన పరిపాలనకు నిదర్శనంగా నిలిచిన భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ ఈనెల 12వ తేదీ అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డులో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కళ్యాణదుర్గం ఇంచార్జ్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా ఉపాధ్యక్షులు ముప్పూరి దేవరాజ్ సీనియర్ నాయకులు బంగారు మల్లారెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తో పాటు జిల్లా అధ్యక్షులు రాజేష్ సీనియర్ బిజెపి నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి మండలం నుండి మూడు వేల మందికి తక్కువ కాకుండా బిజెపి కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, సీనియర్ నాయకులు చెక్కా సుబ్రహ్మణ్యం, పాలబండ్ల ఆంజనేయులు, నరసింహమూర్తి యాదవ్, పట్టణ అధ్యక్షుడు పశువుల సునీల్, రూరల్ మండల అధ్యక్షుడు బోయ సుబ్రహ్మణ్యం, కుందుర్పి మండల అధ్యక్షుడు శివశంకర్, కంబదూరు మండల అధ్యక్షుడు రాము, జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, సుధాకర్, పవన్, వన్నూరు స్వామి కృష్ణమోహన్ రెడ్డి, తలారి కిష్టప్ప, బండి సుధాకర్ పాల్గొన్నారు.

## గైబువలికి శుభాకాంక్షలు తెలిపిన మనోజ్

గుమ్మఘట్ట డిసెంబర్ 10 ప్రభాతవార్త

యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు హిందీ సేవసదన్ మహా విద్యాలయం జనరల్ సెక్రెటరీ ఎస్ గైబువలి కేంద్ర హోం శాఖ అమిత్ షా మంత్రిత్వశాఖలో హిందీ సలహాదారుగా ఎస్. గైబువల్లి నియామకంపై స్వధర్మ సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు,యూత్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కలుగోడు మనోజ్ హర్షం వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వానికి మరియు కేంద్ర మంత్రి అధికారులకు హృదయపూర్వక ప్రతేక కృతజ్ఞతలు తెలియజేశారు

## వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు తరలి రండి

రామగిరి, డిసెంబర్ 10 ప్రభాతవార్త



వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు తరలి రావాలని బిజెపి నాయకులు

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి తరలి రావాలని బిజెపి నాయకులు బుధవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ధర్మవరంలో కాంస్య విగ్రహావిష్కరణ, అనంతపురంలో వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అటల్ మోడీ సుపరిపాలన కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలకు మండలంలోని టిడిపి, జనసేన, బిజెపి నాయకులు ఇంటింటికీ వెళ్లి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి మండల అధ్యక్షులు చిట్రా శివయ్య, సీనియర్ నాయకులు గాజుల శ్రీనాథ్, కోడిరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విసి ని తిలకించిన అధికారులు



విసిలో పాల్గొన్న మండల పరిషత్ అధికారులు, కార్యదర్శులు

రామగిరి, డిసెంబర్ 10 ప్రభాతవార్త

రామగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిపై నిర్వహించిన మాటా మంతి కార్యక్రమాన్ని మండల పరిషత్ అధికారులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తిలకించారు. ముఖ్యంగా పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి ఏ విధంగా చేపట్టాలి, పంచాయితీరాజ్‌లోని సమస్యలు, గ్రామీణాభివృద్ధి గురించి చర్చించారు. అంతేకాకుండా పంచాయితీ కార్యదర్శులు, మండల పరిషత్ సమస్యల గురించి కూడా వీసిలో అధికారులు మాట్లాడటంపై కూడా వారు తిలకించారు. సమస్యలు ఉంటే అధికారులు కూడా అక్కడికి వెళ్లిన సిబ్బందితో మాట్లాడి తెలియజేశారు. వీసిలో సూచించిన సలహాలు, సూచనలపై ముందుకెళ్లాలని ఎంపిడిఓ సూచించారు.

## ధర్మవరం పట్టణంలో పట్టపగలు దొంగతనం

రూ.1.10 లక్షలు విలువ చేసే ల్యాప్ టాప్, సెల్ఫోన్ దొంగతనం

ధర్మవరంటౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని లింగశెట్టిపాళ్యంవీధిలో బుధవారం ఉదయం సాఫ్ట్వేర్ ఉద్యోగి ఇంట్లో గుర్తు తెలియని దొంగలు రూ.1.10లక్షలు విలువ చేసే ల్యాప్ టాప్, సెల్ ఫోన్ ను దొంగతనం చేశారు. బాధితురాలు సాఫ్ట్వేర్ ఉద్యోగి మోలిక వన్ టౌన్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితురాలు మోలిక తెలిపిన వివరాల మేరకు.. లింగశెట్టిపాళ్యం వీధిలో బుధవారం ఉదయం 8గంటల సమయంలో టేబుల్ పై ల్యాప్టాప్, సెల్ఫోన్ పెట్టి వర్క్ చేసుకుంది. అనంతరం మిద్దెపై పని ఉండటంతో మిద్దెపైకి వెళ్లి వచ్చింది. ఆ సమయంలో ఇంట్లో తల్లి, తమ్ముడు లోపల గదిలో ఉండటంతో బయట రూమ్ లో టేబుల్ పై ఉన్న కంపెనీ ల్యాప్టాప్, సెల్ ఫోన్ ను గుర్తు తెలియని దొంగ వచ్చి దొంగతనం చేశాడు. ఇంటికున్న గేటు శబ్దం రావడంతో ఎవరో వచ్చారని ఇంట్లో కుటుంబ సభ్యులు బయటకు వెళ్లి చూడగా గేటు ఓపెన్ చేసి ఉండటంతోపాటు టేబుల్ పై ఉన్న ల్యాప్టాప్, సెల్ ఫోన్ కనిపించలేదు. దీంతో దొంగతనం జరిగిందని తెలుసుకుని చుట్టుపక్కల ఎంత వెతికినా దొంగ ఆచూకి కనిపించలేదు. దీంతో బాధితురాలు మోలిక వెంటనే వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఫిర్యాదు తీసుకుని దొంగ కోసం గాలిస్తున్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధి కొరకు విరాళం

రెండు లక్షల రూపాయలు అందిస్తున్న చిక్కన్న నాగప్ప గురుస్వాములు

కనేకల్లు డిసెంబర్ 10 ప్రభాతవార్త

కనేకల్ మండల కేంద్రంలోని చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధి కొరకు రెండు లక్షల రూపాయలను చిక్కన్న నాగప్ప గురుస్వాములు ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు నాగభూషణ మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము నందు అన్నదాన సత్రం కొరకు దాదాపు 15 చదరాలతో 25 లక్షలతో నూతన భవనాన్ని నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయించామన్నారు.సహాయార్థం చిక్కన్న గురుస్వామి లక్ష రూపాయలు నాగప్ప గురుస్వామి లక్ష రూపాయలు అందించారన్నారు. దాతలు ముందుకు వచ్చి చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ సెక్రెటరీ సోమశేఖర్ రెడ్డి ట్రెజరర్ సుధాకర్ సాయి చరణ్ మణికంఠ గోపాల్ స్వామి లింగరాజు మణికంఠ వినయ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పట్టా భూముల క్రమబద్ధీకరణ కోసం గ్రామ సభలు

అమరాపురం డిసెంబర్ 10 ప్రభాతవార్త



తహసిల్దార్ దృశ్యం

మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ గ్రామాలలో చిన్న సన్నకారు రైతులకు2024 సంవత్సరం జూన్ 15వ తేదీ వరకు రిజిస్టర్ కానీ భూములయొక్క అగ్రిమెంట్ మీద గాని, సాదా బైనామా మీద కొనుగోలు చేసిన డాక్యుమెంట్లను క్రమబద్ధీకరణ చేయుటకు నేటి నుండి గ్రామ సభలను ఏర్పాటు చేసినట్లు మండల తహసిల్దార్ లక్ష్మీనరసింహం తెలిపారు. చిన్న రైతులు 2.5 ఎకరాల తరి, 5 ఎకరాల మెట్ట భూమి కలిగిన వారు, సన్నకారు రైతులు 1.25ఎకరాలతరి, 2.50ఎకరాల మిట్టభూమి కలిగినవారు పైన తెలిపిన రైతులు వారి యొక్క భూమిలో సాగు చేసుకుంటూ రిజిస్టర్ కానీ అగ్రిమెంట్ పత్రాలు పై తెలిపిన తేదీలోపు కొనుగోలు చేసి ఉండాలన్నారు. పై తెలిపిన రైతులు తమ డాక్యుమెంట్లను క్రమబద్ధీకరణ కోసం ఫారం ఎక్స్ దరఖాస్తులను మీసేవ ద్వారా గ్రామ సచివాలయం ద్వారా గాని దాఖలా చేసుకోవడానికి 2027 డిసెంబర్ 31 వరకు గడువు పుడగిస్తూ ఉత్తర్వులను ప్రభుత్వం జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సదరు ఉత్తర్వులు గ్రామీణ ప్రాంతంలోని పట్టా భూములు కలిగిన రైతులకు మాత్రమే వర్తిస్తాయి. ప్రభుత్వ భూములు అసైన్మెంట్ భూములకు ఈ ఉత్తర్వులు వర్తించమని ఆయన పేర్కొన్నారు. కావున మండలంలోని సన్న చిన్నకారు రైతులు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నేటి నుండి గ్రామ రెవెన్యూ అధికారుల ద్వారా గ్రామసభ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## వాజ్ పేయి విగ్రహావిష్కరణకు తరలిరండి

ధర్మవరంటౌన్, డిసెంబరు 10 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని కాలేజ్ సర్కిల్లో గురువారం మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణకు నియోజకవర్గం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని టీడీపీ పార్టీ కార్యాలయ వర్గాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి,రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరాములు హాజరవుతున్నారని, కావున నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు ఉదయం 11గంటలకు హాజరై విజయవంతం చేయాలని టీడీపీ వర్గాలు పిలుపు నిచ్చాయి.

## మడకశిర నియోజకవర్గానికి మహర్దశ...

రూ.11 కోట్ల 31 లక్షలతో నియోజకవర్గంలో సీసీ రోడ్లు బిటి రోడ్లు త్వరలోనే ప్రారంభం

మడకశిర టౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త.



ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఫైల్ ఫోటో.

మడకశిర నియోజకవర్గంలో మడకశిర, గుడిబండ,ఆగలి లో గల మండలాలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఆదేశాల మేరకు 11 కోట్ల 31 లక్షల రూపాయలు సీసీ రోడ్లు,బిటి రోడ్లకు త్వరలోనే రోడ్లు వేస్తున్నట్లు జీవో ద్వారా గ్రాంట్ ను విడుదల చేశారు. టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెల్యే ఏం ఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో, 11 కోట్ల 31 లక్షల రూపాయలు సీసీ రోడ్లు మరియు బీటీ రోడ్లు త్వరలోనే మడకశిర నియోజకవర్గంలో పనులు ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు చరవాణి ద్వారా పత్రిక ప్రకటనకు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవ వేడుకలు



మానవహారంగా నిలబడి వివరిస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం డిసెంబర్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని పిల్లల పల్లి గ్రామము నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం ఘనంగానిర్వహించారు ఈ సందర్భంగా సందర్భంగావిద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామస్తులు ప్రధాన కూడలిలో మానవహారంగా ఏర్పడి ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం గురించి గ్రామ ప్రజలకు తెలియజేశారు. అలాగే ప్రధానోపాధ్యాయులు బసవరాజ్ ఉపాధ్యాయులు జి అశోక్ కుమార్ మానవ హక్కుల ప్రాధాన్యతను విద్యార్థులకు మరియు గ్రామ ప్రజలకు తెలియజేశారు.

## సిఐ పై చర్య కోసం న్యాయవాదుల ధర్నా

హిందూపురం టౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త



డిఎస్పీకి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఒక కేసు అంశంలో వివరాలు అడిగినందుకు పోలీస్ స్టేషన్ వెళ్లిన న్యాయవాదిపై వన్టౌన్ సీఐ చులకన చేస్తూ దురుసుగా మాట్లాడాలని నిరసిస్తూ న్యాయవాదులు స్థానిక అంబేద్కర్ వద్ద బుధవారం ధర్నా చేపట్టారు. సంబంధిత సీఐపై చర్య తీసుకోవాలని మాజీ అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇందాద్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ధర్నా జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి డి.ఎస్.పి. మహేష్ వినతిపత్రం తీసుకున్నారు.

## పీసీ ప్యాపిలిలో పొలం పిలుస్తోంది

వజ్రకరూరు డిసెంబర్ 10 ప్రభాతవార్త



రైతులకు సూచనలు ఇస్తున్న మండల వ్యవసాయ అధికారి మధుకర్

మండలం లోని పీసీ ప్యాపిలి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం నుండి వచ్చిన శాస్త్రవేత్తలు విత్తన శుద్ధి, తెగుళ్లపై తీసుకోవలసిన సూచనలు గురించి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కంది పంటలో ప్రస్తుత సమయంలో చేపట్టవలసిన అంశాలపై వివరించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ బి.కే కిషోర్ రెడ్డి కందిలో వచ్చే మారుక మచ్చల పురుగు, శనగపచ్చ, రసం పీల్చే పురుగులలో నివారణ చర్యల గురించి తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి మధుకర్ రైతులకు ప్రభుత్వం అందజేస్తున్నపథకాలు గురించి, వివిధ పంటలలో లింగాకర్షక బుట్టలు, జిగురు అట్టల ప్రాముఖ్యతను వివరించారు. వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ బి చందన కృషి విజ్ఞాన కేంద్రంఅందిస్తున్న సేవల గురించి తెలియజేశారు. అనంతరం. కంది పంటను పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు నాగన్న, ఎంపీఈవో గంగన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బూదిలి వద్ద రోడ్డు ప్రమాదం

ఇద్దరికీ తీవ్ర గాయాలు.

గోరంట్ల డిసెంబర్ 10 ప్రభాతవార్త



తీవ్రంగా గాయపడ్డ యువకులు



మండలంలోని బూదిలి గ్రామ సమీపంలో గల సచివాలయం సర్కిల్ వద్ద బుధవారం రాత్రి ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తాపడ్డసంఘటనలో ఇద్దరి యువకులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో పుట్టపర్తి మండలంలోని ఇద్రాసు పల్లి గ్రామానికి చెందిన తేజ(17) చరణ్(18) లకు తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను సంఘటన స్థలం వద్ద నుంచి 108 వాహనం ద్వారా గోరంట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడ ప్రథమ చికిత్సల అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలిస్తున్నట్లు సమీపు బంధువులు తెలిపారు. ఈ ప్రమాదంపై వాస్తవ విషయాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## అప్పుల బాధ తో రైతు ఆత్మహత్య

తాడిమర్రి డిసెంబర్ 10 (ప్రభాతవార్త)



మండల పరిధిలో పూల ఓబయ్య పల్లి ఓసి కాలనీకి నివాసి శెట్టిపల్లి నరసింహారెడ్డి (58) అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు తాడిమర్రి ఎస్సై కృష్ణవేణి తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

మృతుడు నరసింహారెడ్డి (ఫైల్ ఫోటో)

## డిప్యూటీ ఎంపీడీవో గుర్రం నందకుమార్ కు ఘన సన్మానం

పదోన్నతి పొందినందుకు శుభాకాంక్షలు తెలిపిన ఏపీటీఎఫ్ ఉరవకొండ జోన్ నాయకులు

ఉరవకొండ, డిసెంబరు 10 ప్రభాతవార్త



డిప్యూటీ ఎంపీడీవో గుర్రం నందకుమార్ ను సన్మానించిన ఏపీటీఎఫ్ ఉరవకొండ జోన్ నాయకులు

డిప్యూటీ ఎంపీడీవో గుర్రం నందకుమార్‌ను బుధవారం ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ఉరవకొండ జోన్ నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణంలో జరిగిన కార్యక్రమంలో గుర్రం నందకుమార్ ను శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గుర్రం నందకుమార్ ఇటీవల విడపనకల్లు మండల డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుర్రం నందకుమార్ మరిన్ని పదోన్నతులు పొంది ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాలకు చెందిన ఫెడరేషన్ బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో ఎన్నిక ఏకగ్రీవం...

మడకశిర టౌన్ డిసెంబర్ 10 ప్రభాతవార్త



ఏపీఎన్‌జిజిఓస్ అధ్యక్షులుగా రాము.

మడకశిర నియోజకవర్గ ఏపీ ఎన్జీవో ఎన్నికల్లో అధ్యక్షున్ని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నా రు బుధవారం స్థానిక ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో సమావేశ భవనం నందు మడకశిర తాలూకా ఏ పి ఎన్ జి జి ఓస్ అసోసియేషన్ ఎన్నికలు నరసింహులు ఎన్నికల అధికారి వారి అధ్యక్షతన నిర్వహించారు.ఈ ఎన్నికల యందు అధ్యక్షులుగా రాము,అసోసియేట్ ప్రెసిడెంట్‌గా అనిల్ కుమార్.వైస్ ప్రెసిడెంట్ లుగా రంగనాథ్. నలినాక్షి.రాజేష్‌బాబు,జాయింట్ సెక్రటరీలుగా దిలీప్ కుమార్.షిఫా కౌసర్. మల్లప్ప,మల్లే శ్వరీ.ట్రెసరర్‌గా రమేష్ నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనారు.ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీజీవో ఎస్ రాష్ట్ర ఉపాధ్య క్షులు జక్కల మాధవ్,జిల్లా అధ్యక్షులు లింగా రామ్మోహన్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు, పుట్టపర్తి, ధర్మవరం,హిందూపురం తాలూకాల కార్యవర్గ సభ్యులు మరియు మడకశిర తాలూకా పెన్స నర్స్ అధ్యక్షులు మల్లికార్జున మరియు మాజీ అధ్యక్షులు గంగాధర్ సత్యనారాయణచారి, పిఆర్ ఉద్యోగులు సుబ్బు, హనుమంతరాయప్ప, కైసర్ బేగం అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా మానవహక్కుల దినోత్సవం

ధర్మవరంటౌన్, డిసెంబరు 10 ప్రభాతవార్త



శ్రీసాయి డిగ్రీ కళాశాలలో కేక్కట్ చేస్తున్నప్రిన్సిపల్, అద్యాపకులు

పట్టణంలోని శ్రీసాయిడిగ్రీ, వివేకానంద, ప్రభుత్వ కెహెచ్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో బుధవారం మానవహక్కుల దినోత్సవాన్ని ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా శ్రీసాయిడిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ పణికుమార్, న్యాయవాదులు బార్గవి,విజయరాఘవేంద్ర, సుమలత, బాలసుందరీలు కేక్ కట్ చేసి మానవ హక్కుల దీపోత్సవాన్ని జరుపుకున్నారు. అదేవిధంగా వివేకానంద డిగ్రీకళాశాలలో కూడా కళాశాల ప్రిన్సిపల్ కరణం హర్షవర్ధన్, న్యాయవాది బార్గవిలు మానవహక్కుల దినోత్సవాన్ని విద్యార్థులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ కెహెచ్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలోకూడా మానవహక్కుల దినోత్సవాన్ని ప్రిన్సిపల్ ప్రభాకర్రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో అధ్యాపకులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను అన్ని విధాల ఆదుకోవాలి

సోమందేపల్లి డిసెంబర్ 10 ప్రభాతవార్త



ఉప తాసిల్దార్ కు వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమం దేపల్లి మండల సమితి ఆధ్వర్యం లో రైతులను ఆదుకోవాలని మండల ఉప తాసిల్దార్ రెడ్డి శేఖర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, విషయం, పత్తి ,మొక్కజొన్న ,అరటి తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రకటించి కొనుగోలు చేయాలని భూములేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని , ఖరీఫ్ సీజన్లో 50లక్షల మెట్రిక్‌టన్నులు ధాన్యంకొనుగోలు చేస్తామని అందుకుగాను 6 కోట్లు 70 లక్షల కోన సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పిరాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుంది కనీసం గోన సంచులను రైతాంగా నికి అందించడంలో విఫలం అవుతుంది, తేమశాతం పేరుతో ధాన్యం రంగు మారిందని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక షరతులు పెడుతున్నారు కనీసం పంటలను ఆరబెట్టుకోవడానికి తడవకుండా కాపాడుకోవడానికి టార్పాలను ఇవ్వడం లేదు పత్తి కొనుగోలు విషయంలో పీఎం మ్యాప్ సీఎం మ్యాప్ పేరుతో అనేక ఇబ్బందులు పెడుతున్నారు రాష్ట్రంలో రెండు లక్షల 50 హెక్టార్లు మొక్కజొన్న పంట రైతులు సాగు చేశారు 13 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా మద్దతు ధర క్వింటాలకు,2400, ఉన్నప్పటికీ వ్యాపారులు మార్కెట్లో,1600 నుంచి,1700, మధ్యలో కొనుగోలు చేస్తున్నారు మొక్కజొన్న కొనుగోలు చేయడానికి ఇంతవరకు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు ఖరీఫ్ ప్రారంభం నుండి పత్తి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు రాయలసీమ జిల్లాల్లో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కిలో అరటి పండ్లకు 50 పైసలు ధర కూడా రావటం లేదు వ్యాపారస్తులు సిండికేట్గా మారి రైతులు ఆదాయాన్ని గండి కొడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం జోక్యం లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో అరటి రైతులుఉన్నారు దేశరైతాంగానికి నష్టంచేసే విధాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి దీంతో రైతు కుటుంబాలు కుదేలు అవుతున్నాయి ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి, సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్ ,సహాయ కార్యదర్శి అంజనమ్మ, సిపిఐ మండల సభ్యులు శ్రీకాంత్, చంద్రశేఖర్, మల్లేష్, సునీల్, రాజేష్, అనిల్, మహిళా సభ్యురాలు, నూర్జాన్, లక్ష్మీనరసమ్మ పాల్గొన్నారు.

## 12న శ్రీబుగ్గ సంగమేశ్వరస్వామి ఆలయం హుండీ లెక్కింపు

గుంతకల్లు, డిసెంబర్ 10 ప్రభాతవార్త

ఈనెల 12వతేదీ ఉదయం 11 గంటలకు మండల పరిధిలోని శ్రీబుగ్గ సంగమేశ్వరస్వామి దేవాలయ హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహక అధికారి కృష్ణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయ కమిటీ, భక్తులు, గ్రామపెద్దలు, దేవాదాయ శాఖ, అనంత గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు జరుగనున్నట్లు పేర్కొన్నారు.

